శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## శ్రీ వెంకటేశ్వరుడికి అత్యంత వైభవంగా పుష్పయాగం



**కావలి రూరల్, మార్చి 12 ప్రభాతవార్త** కావలి పట్టణం కచ్చేరిమిట్ట బాలాజీ వీధిలో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల చివరి రోజు స్వామి వారికి అత్యంత వైభవంగా భక్తిశ్రద్దలతో పుష్పయాగాన్ని నిర్వహించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ రకాల పుష్పాలను తీసుకొచ్చి స్వామి వారికి పుష్పయాగం జరిపించారు.ఈ పుష్పయాగాన్ని ఆలయ ప్రధాన అర్చకులు బుర్రా శేషాచార్యులు మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అన్నవరం వెంకట సత్యనారాయణ, కార్యనిర్వాహకులు తిరివీధి ప్రసాద్, తిరివీధి బ్రహ్మయ్య, మారుతీరావులు మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయన్నారు. ఈ ఏడాది అందరిని ఆకట్టుకునే విధంగా అత్యంత వైభవంగా అందరి సహాయ సహకారాలతో నిర్వహించామన్నారు. భక్తులకు అన్ని వసతులు కల్పించామన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఈ ఉత్సవాలు అత్యంత అద్భుతంగా నిర్వహిస్తామన్నారు. రాబోవు రోజుల్లో ప్రతి శనివారం స్వామి వారికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలకు ఆర్థిక సహాయం చేసిన పారిశ్రామికవేత్త దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్, సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఉత్సవాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి ఒక భరోసా కల్పించిన కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తిరివీధి ప్రసాద్ మాట్లాడుతూ అన్నసంతర్పణ కార్యక్రమంలో లేకపోయినా దగ్గరుండి కార్యక్రమాన్ని ద్విగ్విజయంగా పూర్తి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రాణం ఉన్నంత వరకు ఆలయంలో అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం తీర్థప్రసాద వినియోగ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంతారావు, హరిబాబు, మధు, భక్తులు పాల్గొన్నారు.

## కష్టాల నుండి ఎదిగిన పార్టీ వైసిపి: మంత్రి కాకాని



ముత్తుకూరు,మార్చి12,ప్రభాతవార్తఎన్నో కష్టాలు ఎదుర్కొని అధికారంలోకి వైసిపిని తీసుకుని వచ్చిన ఆంధ్రరాష్ట్ర ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.ఆదివారం ముత్తుకూరు మండలంలోని పొట్టెంపాడు గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు.మాజీ సర్పంచ్ పల్లంరెడ్డి జనార్ధన్‌రెడ్డి ఆయనకుఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసిపి పార్టీ ఆవిర్భావం ముందు ఢీల్లీలో సోనియాగాంధీతోనూ ఆంధ్రాలో చంద్రబాబునాయుడుతోనూ పోరాటం చేసి ఆంధ్రరాష్ట్ర ప్రజల మన్ననలు పొంది వారిఇంటిలోని బిడ్డగా ఉంటూ ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి వారికి అనేక సంక్షేమపథకాలు ఏర్పాటు చేసి వాటిని నెరవేరుస్తుంది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.2024లో కూడా వైసిపిఅధికారంలోకి రావడం తధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి,జడ్పిటిసిసభ్యుడు,వెంకటరమణయ్య,సాయిరెడ్డి,సర్పంచ్‌లు ఆలపాక సీనయ్య,పలుకూరు జనార్ధన్‌రెడ్డి,కృష్ణవేణి,ఉపసర్పంచ్ బ్రహ్మనందం,పొట్టెంపాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం 8 దాటినా.. వీడని మంచు





**కోవూరు, మార్చి12 ప్రభాతవార్త** : ఆదివారం కోవూరులోని పలు ప్రాంతాలు ఉదయం 8 గంటలకు సైతం పూర్తిగా మంచుతో నిండిపోయాయి. రైల్వేస్టేషన్, తదితర ప్రాంతాల్లో ఈ మంచు కారణంగా రైళ్ల లైట్లు వేసుకుని మరీ ప్రయాణించాయి. ప్రధాన రహదారుల్లో సైతం ప్రయాణించే అన్ని వాహనాలు లైట్ల వెలుతురులోనే ప్రయాణించాయి. అదృష్టవశాత్తు ఈ మంచు కారణంగా ఏ ప్రాంతంలోనూ ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోలేదు.

## విద్య, వ్యవసాయ, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిన సియం జగన్



**కావలి, మార్చి 12 ప్రభాతవార్త** విద్య, వ్యవసాయం, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి చేసిన అభివృద్ధిని ప్రజలందరూ గమనిస్తున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వైసిపి పార్టీ స్థాపించి 13 సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్‌ను కట్ చేసి వైసిపి నేతలకు, కార్యకర్తలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సియం జగన్ నవరత్నాలలో చెప్పిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్క పథకాన్ని ప్రజలకు వర్తింపజేయడం ఎంతో గర్వంగా వుందన్నారు. సియం జగన్ అభివృద్ధిని చూసి ఓర్వలేక టిడిపి నేతలు తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. పచ్చ మీడియా రాస్తున్న కథనాలకు తాము భయపడేది లేదని హెచ్చరికలు చేశారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగలేదని చేస్తున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అభివృద్ధి విషయంలో ఏ సెంటర్‌లో చర్చకు నిర్ణయిస్తారో అక్కడకి వస్తామని ఆయన సవాల్ విసిరారు. టిడిపి పాలంలో శిలఫలకాలు వేసి వదిలేశారన్నారు. కావలి ముసునూరు నుండి ట్రంకురోడ్డు విస్తీర్ణ పనులు జరుగుతున్నాయన్నారు. వివిధ మండలాల్లో రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. రామాయపట్నం పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు చివరి దశలో వున్నాయన్నారు. త్వరలో సియం జగన్ ప్రారంభిస్తారన్నారు.తుమ్మలపెంట రోడ్డు టెండర్లు పూర్తయ్యాయన్నారు. కావలి కలుగోళమ్మ బ్రిడ్జికి కూడా టెండర్లు పూర్తయ్యాయన్నారు. త్వరలో పనులు మొదలు పెట్టి తన హాయంలోనే అన్ని పూర్తి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి కాకాణిని కలిసిన వంటేరు



**కావలి, మార్చి 12 ప్రభాతవార్త** వ్యవసాయ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కావలి మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి నెల్లూరులోని ఆయన నివాసంలో ఆదివారం కలిశారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 20 రోజుల పాటు వంటేరు చేసిన ప్రచార విషయాలను మంత్రి కాకాణి దృష్టికి తీసుకెళ్లారు. ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులకు భారీ మెజార్టీ వస్తుందని మంత్రికి ఆయన చెప్పారు. మంత్రి కాకాణితో వంటేరు సుదీర్ఘంగా చర్చలు జరిపారు.

## నేడు జిల్లాలో శాసనమండలి ఎన్నికలు





**నెల్లూరు అర్బన్,మార్చి12,ప్రభాతవార్త** శాసనమండలి ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా సోమవారం ఉదయం 8:30గంటలకు ప్రారంభ మతోంది. ఇందుకోసంఅధికారఘనం పూర్తిగా ఏర్పాట్లు చేశా రు. శనివారం సాయంత్రం ప్రచారం ముగిసింది.ఆదివారం రోజు ప్ర త్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు పంపించారు.ఇందుకోసం వాహనాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ బాక్స్‌లు,పత్రాలు ఇతర సామాగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాల వద్దకు చేర్చారు.జిల్లాలోని 4రెవెన్యూ డివిజన్ పరిధిలో 169పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ప్రధాన ఎన్నికలఅధికారి,కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు తెలిపారు.పట్టభద్రుల ఎన్నికల్లో 22మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.ఉపాధ్యాయ పరిధిలో 8మంది పోటీ ఉన్నారు.జిల్లా వ్యాప్తంగా 1,07,635మంది పట్టభద్రుల ఓటర్లు నమోదైఉన్నారు.వీరుకాక ఉపాధ్యా య ఓట్లు 8,165మంది ఉన్నారు.169 పోలింగ్ కే ంద్రాల్లో పట్టభద్రుల కోసం 169కేంద్రాలు,40ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.వీరికోసం 1729 పోలింగ్ సిబ్బందినినియమించారు.భద్రత కోసం 1350 మంది పోలీసులను ఏర్పాటు చేశారు.సహాయ కేంద్రాల్లో ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.284బ్యాలెట్ బాక్స్‌లు పట్టభద్రుల కోసం మరో 88బ్యాలెట్ బాక్స్‌లు ఉపాధ్యాయుల కోసం వినియోగిస్తు న్నా రు.ఆదివారం అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల నుంచి అధికారులు,సిబ్బంది,సామాగ్రిని జిల్లాలో ఉన్న 37 మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు తరలించడంజరిగింది.ప్రధాన పార్టీలైన వైయస్సార్,టిడిపి పట్టభద్రుల అభర్థులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి,కంచర్ల శ్రీకాంత్‌తో పాటు మరో 20మంది పోటీలో ఉన్నారు.అలాగే ఉపాధ్యాయుల స్థానంలో 8మంది పోటీ చేస్తున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్





**ఆత్మకూరు,మార్చి12ప్రభాతవార్త:** ఆత్మకూరులోని పాల్‌టెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఆదివారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వి.ఎన్.చక్రధర్‌బాబు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన అధికారులకు , పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈసందర్భంగా పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన సూక్ష్మ పరిశీలకులకు ఏర్పాటు చేసిన కౌంటర్‌ను , స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ చక్రధర్‌బాబు మాట్లా డుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లలోని 4రెవెన్యూ డివిజన్స్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. ఆదివారం సాయంత్రానికి పోలింగ్ సిబ్బంది , సూక్ష్మ పరిశీలకులు, వెబ్ కాస్టింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారన్నారు. సోమవారం ఉదయం 8గంటలకు పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించడానికి అవసరమైన మౌళిక సదుపా యాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించడానికి అవసరమైన మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక ్టర్ వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించామని , ఓటర్లందరికీ ఓటరు స్లిప్స్‌ను పంపిణీ చేయించా మన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన పెన్ను తో మాత్రమే మార్క్ చేయాల్సి ఉం టుందని కలెక్టర్ తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యా య ఓటర్లందరూ స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు





**నెల్లూరు క్రైమ్,మార్చి12,ప్రభాతవార్త** శాసనమండలి ఎన్నికల్లో పోలింగ్ సమయంలో ఎవరైనా శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నెల్లూరు ఎస్పీ విజయరావు స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో పోలీస్ అధికారులు,సిబ్బందికి జిల్లా పోలీస్ పేరేడ్ మైధానంలో ఎన్నికలకు సంబంధించి విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నాయని అవి సజావుగా జరిగేందుకు 1340మంది అధికారులు,సిబ్బంది 4ప్లాట్లు ఏపిఎస్‌పి సిబ్బందిని నియమించా మన్నారు.21రూట్లలో 21మొబైల్ పార్టీ ఏర్పాటుచేశామన్నా రు.24 ఫ్లైయింగ్ స్కాడ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ప్రజలు నిర్భయంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని చెప్పారు.169పోలింగ్ స్టేషన్లో 95సమస్యాత్మక,74సాధారణ కేంద్రాలను గుర్తించామని వెల్లడించారు.ఆయా పోలింగ్ స్టేషన్ల పరిసరాల్లో 144సెక్షన్ విధించామని,పైగా 30పోలీస్ యాక్ట్అమల్లోఉందన్నారు.పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా మంచినీళ్ల బాటిళ్లు,ఇంకు సీసాలు,పెన్నులు,మొబైల్‌ఫోన్లు తీసుకువెళ్లరాదని చెప్పారు.అన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని ఎస్పీ చెప్పారు.ఎవరైనాచట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడున్నట్లైతే డయల్ 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ హిమవతి,ఇతర పోలీస్ ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా కవయిత్రీ మొల్ల మాంబ జయంతి వేడుకలు



**నెల్లూరుటౌన్,మార్చి12ప్రభాతవార్త** కవయిత్రీ మొల్ల మాంబ జయంతి వేడుకలను ఆధివారం నెల్లూరు నిర్వహించారు. జిల్లాలో సమాజ సేవలో విధినిర్వహణలో అంకిత భావం కలిగిన మహిళలకు, విశిష్ట వనితా పురస్కార ప్రధానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మొల్ల మాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నెల్లూరు గ్రామిణ నియోజక వర్గంలో నికోత్తూరులోని శాలివాహన సంఘంలో నిర్వ హించారు. శాలివాహన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.నర్సయ్య ఆధ్వర్యంలో ఈ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. రాజకీయ రంగంలో వున్న మహిళలు,డాక్టర్లు, వివిధ రంగాలలోని ప్రాధన్యతకలిగిన మహిళలకు విశిష్ట వనితా పురస్కారాలు ఆందజేశారు. ముఖ్య అతిధులుగా హజరైన ఇన్‌కంటాక్స్ అధికారి భరద్వాజా శ్రీనివాస్, ప్రముఖ డాక్టర్ మధుసూధన్ రావు, సైన్టిస్టు సూర్య నారాయణ, నేటి మహిళలు ప్రాధాన్యత, విద్య యొక్క అవశ్యకతను తెలియ పరిచారు. ఈ కార్యక్ర మంలో మహిళా కార్యదర్శి సుభాషిణి, ప్రధన కార్యదర్శి పెళ్ళూరు శ్రీనివాసులు, తదితరులున్నారు.

## వైసిపిది ప్రజాప్రభుత్వం : ఎమ్మెల్యే



**కందుకూరు,మార్చి12,ప్రభాతవార్త** వైసిపి ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ము ఖ్యమంత్రి అవ్వడం పేదల ఉద్దరణ కోసమేనని చెప్పారు.ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో వైయస్సార్‌సిపి13వ ఆవిర్భావ దినోత్సవం జరిగింది.తొలుత ఎమ్మెల్యే వైయస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రప టానికి పూలమాల వేసిఘనంగా నివాళ్లు అర్పిం చారు.తదనంతరం వైసిపి శ్రేణుల సమక్షంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరంభారీ కేక్‌ను కట్‌చేసారు.ఎమ్మెల్యే మహీధ్ర్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహ న్‌రెడ్డి ప్రభుత్వంనిరం త రంగా ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నట్లు చెప్పారు.పారదర్శ కంగా ప్రభుత్వం ప్రజలను పరి పాలి స్తు న్నట్లు ఆయన కొనియాడారు.ఈ నేపధ్యం లో ప్రభుత్వానికి విద్యాధికులు, ఉపాధ్యాయులు మరింత వెన్నుదున్ను గాని లవాలని విజ్ఞప్తి చేశారు.సో మవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల కుమద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార క్రమంలో రఫీ,అబ్దుల్ రెహ్మాన్,గంగిరెడ్డి,తోకల కొండయ్య,తొట్టెంపూడి శ్రీనివాసరా వు,కొం దూరి వసంతరావు,ము ప్పవ రపు కిషోర్,జాజు లకోటేశ్వరరావు,బ్రహ్మానందం,ఇంటూరి మాధవ రావు,వెం కటరావు,భీమలరాజా,ఆవుల మాధవరావు,కొమరం బ్రహ్మయ్య పలువురు సీనియర్ వైసిపి నాయ కులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి సీనియర్ ఓపెన్ , మహిళల చెస్ పోటీలు



**కోవూరు మార్చి 12 ప్రభాతవార్త** కోవూరు శ్రీచైతన్య టెక్నోస్కూల్ నందు సీనియర్ ఓపెన్ మరియు మహిళల చదరంగం పోటీలు ఎస్‌పిఎస్‌ఆర్ జిల్లా అసోసియేషన్ ఆదర్వర్యంలో నిర్వహించారు. ఈపోటీలలో ఆయా కేటగిరిలలో మొదటి స్థానంలో నిలిచనటువంటి చదరంగం క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈపోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు స్కూల్ ప్రిన్సిఫల్ హనుమంతరావు, డీన్ పెంచలబాబు, సీనియర్ క్రీడాకారులు చోడా వెంకటేశ్వరరావు చేతుల మీద బహుమతి ప్రధానం చేసినట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి పి మస్తాన్‌బాబు తెలిపారు.ఈ టోర్నమెంట్‌కు ఆర్బిటర్లుగా సూరం వంశీకృష్ణా,కాకుమూడి స్వాతి, విన్నకోటి కిషోర్ వ్యవహరించారు. టోర్నమెంట్ పర్యవేక్షకుడిగా వేముల ప్రదీప్ వ్యవహరించారు.విజేతలుగా సీనియర్ ఓపెన్ విభాగం నుండి అందలమాల హేమల వర్ధన్-నెల్లూరు, గౌతమ్ అశోక్-నెల్లూరు, ప్రద్యుమ్నలక్ష్మీ వేముల కొత్తవంగల్లు, పి మితిలేష్-నెల్లూరు, మహిళా విభాగం నుండి గొట్టేటి హిమతేజస్వినీ-బుచ్చిరెడ్డిపాళెం, ప్రద్యుమ్న లక్ష్మీవేముల కొత్తవంగల్లు, కంట అలేఖ్య-బుచ్చిరెడ్డిపాళెం, మునగదీక్ష నెల్లూరు అని వారు తెలిపారు.

## పేదలకు పెద్దఎత్తున అన్నదానం



**బుచ్చి మార్చి 12 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని నాజ్ దియేటర్,లాడ్జి,కెం హాస్పటల్స్,గ్లోబల్‌స్కూల్ వ్యవస్థాపకులు షేక్ ఖాజామొహుద్దీన్ 22 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో కుమారులు షేక్ కరిముల్లా, షేక్ గౌస్‌మొహుద్దీన్, మగ్గం మొహుద్దీన్,మనవళ్ళు కార్మికులు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రంలో జన్మదిన వేడుకలు

**బిట్రగుంట, మార్చి 12 ప్రభాతవార్త :**బోగోలు మండలం ముంగమూరులోని భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో ఆదివారం సొసైటీ మాజీ డైరెక్టర్ బొడ్డు ప్రభాకర్‌రెడ్డి దంపతుల కుమార్తె పూజిత జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. సమాజంలో అనాధ, పేద వారికి ఆదరాభిమానాలు ఎంతో అవసరమని తమ కుమార్తె కోరిక మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోటారెడ్డి, వేణుగోపాలరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మాల్యాద్రిరెడ్డి, శివ నితీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్‌తో సిబ్బంది



**కావలి, మార్చి 12 ప్రభాతవార్త:** సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మెటీరియల్‌తో సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ఆదివారం తరలివెళ్లారు. కావలి ఆర్డీవో కార్యాలయం సమావేశ మందిరం నుంచి పోలింగ్ సామాగ్రిని సిబ్బంది పోలీస్ బందోబస్తు మధ్య ఆర్టీసి బస్సులలో తరలివెళ్లారు.కావలి రెవెన్యూ డివిజన్‌లోని 10 మండలాల్లో ఏర్పాటు చేసిన 36 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది సామాగ్రితో వెళ్లారు. కావలి ఆర్డీవో శీనానాయక్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం సాగింది.

## ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు,మార్చి12ప్రభాతవార్త:** ఆనాడు ప్రజలు పడుతున్న కష్టాలు, బాధలు చూసిన వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీని స్థాపించి వారి వెంట నడిచారని, నేడు అధికారంలోకి వచ్చాక ఆయన చేస్తున్న సంక్షేమ పథకాలతో జనమంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్నారని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం వైఎస్ఆర్‌సిపి ఆవిర్భవించి 12సంవత్సరాలు పూర్తిచేసుకొని 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనల మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి , జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్యల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్ఆర్‌సిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ స్థాయిలో కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ దివంగతముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం ఆయన మరణాన్ని జీర్ణించుకోలేక అశువులు బాసిన వారి కుటుంబాలకు ఓదార్పు యాత్ర ప్రారంభించిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా ప్రజల వద్దకు చేరుకున్నారని ఆయన ప్రజా సమస్యల పట్ల ఉన్న తపన, వారికోసం చేస్తున్న సంక్షేమ పథకాలే ఇప్పుడు ప్రజలు ఆయన్ను గుండెల్లో నిలుపుకునేలా చేశాయన్నారు .ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్‌సిపి 13వ ఆవిర్భావం సందర్భంగా ఆయన సంక్షేమాభివృద్ధి పాలనకు నీరాజనాలు పలుకుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రియాక్ జేఎస్ అంశంపై అవగాహన పెంచుకోవాలి




**కోవూరు, మార్చి12 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక రంగంలో వచ్చే వివిధ నూతన విధానాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం నరగామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం సీఎస్ఈ విద్యార్థులకు రియాక్ జేఎస్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియాక్ జేఎస్ ఫ్రేమ్ వర్క్ అనేది ఓపెన్ సోర్స్ జావా స్క్రిప్ట్ ప్రేమ్ వర్క్ ఫేస్‌బుక్ అభివృద్ధి చేసిన లైబ్రరీ అన్నారు. ఇది ఇన్‌ట్రాక్టివ్ యేసర్ ఇంటర్ ఫేస్‌లుక్ వెబ్ లుక్ అప్లికేషన్లను సమర్ధవంతంగా రూపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఎసఈ విభాగాధిపతి వి. గాయత్రి, రిసోర్స్ పర్సన్‌లుగా వి. రంతుల్లాలు పలు సూచనలు చేశారు. సమన్వయకర్తలుగా షేక్ ఆసిఫ్, వై. వెంకట రమేష్ , బి. పూజితలు వ్యవహరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



**చేజర్ల, మార్చి12ప్రభాతవార్త:** మండలంలో సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సంగం సిఐ రవినాయక్ పేర్కొన్నారు. సోమవారం జరగనున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి చేజర్ల ఉన్నతపాఠశాలలో పోలింగ్‌బూత్‌లను ఏర్పాటు చేశారు. ఎన్నికల సందర్భంగా 144సెక్షన్ అమలులో ఉందని ఆయన పేర్కొన్నారు. ఓటువేసేవారు సెల్‌ఫోన్‌లు,ఎలక్ట్రానిక్ వస్తువులు ,వాటర్‌బాటిల్స్ ,ఇంక్‌బాటిల్స్, మంటలను కలిగించే ఏదైనా వస్తువులు, మారణాయుధాలను పోలింగ్‌బూత్‌లోకి తీసుకెళ్ళకూడదన్నారు. ప్రతి ఓటరు తనవద్దనున్న ఓటరు స్లిప్‌తోపాటు ఎన్నికల సంఘం సూచించిన ఆధార్, పాన్, డ్రైవింగ్‌లైసెన్స్,పాస్‌పోర్ట్ ,ఆర్‌జిఇ స్మార్ట్‌కార్డ్‌లలో ఏదైనా ఒరిజనల్ కార్డులను తీసుకెళ్ళాలని ఆయన సూచించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈయనవెంట చేజర్ల ఎస్ఐ మరిడినాయుడు, సిబ్బంది ఉన్నారు.

## బెల్టు షాపుల్లో జోరుగా మద్యం విక్రయం




**గుడ్లూరు,మార్చి12,ప్రభాతవార్త:** శాసనమండలి ఎన్నికల దృష్టా ్య శనివారం నుంచి గుడ్లూరు మండలంలో మద్యం దుకాణాలు మూసివేశారు.మూడురోజుల పాటు సెలవు ప్రకటించారు.అయితే ఇక్కడ మాత్రం అన్ని గ్రామాల్లో బెల్టు షాపులు వెలిసాయి.తద్వారామద్యం సీసాలను విక్రయిస్తున్నారు.ఎక్సైజ్ అధికారుల తనిఖీలోనే యదేచ్ఛగా యజమానులు మద్యాన్ని విక్రయిస్తుండటం విశేషం.ఆదివారం ఆ శాఖ అధికారులు పైపైన కలియతిరిగారు.అయితే వారి ముందే మద్యం తీసుకుపోతున్నా చూసి చూడనట్లుగా ఉన్నారు.దుకాణాలు మూసివేసే ముందురోజే షాపుల్లో ఉన్న మద్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించి ఎన్నికల సమయంలో విక్రయిస్తున్నారు.

## అంకమ్మ తల్లి గుడికి విరాళం

**కందుకూరు,మార్చి12,ప్రభాతవార్త:** కందుకూరు పట్టణంలోని గ్రామదేవత శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణ పనులు కొనసాగింపులో భాగంగా ఆదివారం పలువురు అమ్మవారికి విరాళం అందజేశారు. పట్టణానికి చెందిన కీర్తిశేషులు భీమన వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని లక్ష్మీ,కుమారుడు రోషన్, పద్మావతి,కాత్యాయనిలు 25,516లను అందజేశారు.అలాగే 5,116లను గద్దె రామకృష్ణ కుటుంబ సభ్యులు,ఆముదాలపల్లి ఆదినారాయణ కుటుంబసభ్యులు బంగారు యంత్రం కోరకు58,116లను అందజేశారు.ఆలయ పున:నిర్మాణ కమిటీ సభ్యులు వై.వెంకటరెడ్డి,పిడికిటి వెంకటేశ్వర్లు ,ఆవులమా ధవరావు, మాదాల మాల్యాద్రి,కోవూరి మాలాకొండయ్య తదితరుల సమక్షంలో ఈ విరాళాన్ని అందజేయడం జరిగింది.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన గంగోడు నాగేశ్వరరావు



**సైదాపురం,మార్చి12,ప్రభాతవార్త:** నేడు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సైదాపురంలోని పోలింగ్ కేంద్రాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు బృందం ఆదివారం పరిశీలించారు.అనంతరం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీకిసంబంధించి పోలింగ్ ఏజెంట్లతో సమావేశమైయ్యారు.మండల పార్టీ అధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.పోలింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఓట్లు వేయాల్సిన తీరు గురించి తనప్రతినిధులతో దిశానిర్ధేశం చేశారు.ఆయన వెంట ఆ పార్టీ నాయకులు నలమారు వెంకటేశ్వరరెడ్డి,మేకల కృష్ణంనాయుడు, పద్దాల కిరణ్‌కుమార్ యాదవ్,స్వర్ణ విజయకుమార్, పవన్‌కుమార్, పెంచలయ్య, రమేష్‌బాబు, కందాటిద యాకర్‌రెడ్డి,మాధవరావు,బట్టేపాటి వెంకటేశ్వర్లు,కె.రాజశేఖర్,అంకం ప్రసాద్,ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరోజనమ్మకు ఆర్థిక సహాయం చేసిన కాకర్ల సురేష్



**కొండాపురం, మార్చి 12 ప్రభాతవార్త:** కొండాపురం మండలం సాయిపేట పంచాయతీ ఎర్రబాళెం గ్రామంలోని ఎస్టీ కాలనీలో వుంటున్న మానకం సరోజనమ్మ కిడ్నీ సమస్యతో బాధపడుతుంది. ఈ విషయాన్ని కాకర్ల ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. ఆయన స్పందించి సరోజనమ్మ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ వెంట మాజీ జెడ్పీటీసీ దామా మహేష్, మాజీ మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబునాయుడు, మండల కన్వీనర్ బొట్లగుంట హరిబాబు, మాజీ ఉపసర్పంచ్ కొమ్మి ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించి మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**కావలి రూరల్, మార్చి 12 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మద్యం అమ్మకాలు నిషేధించడంతో నిబంధనలను అతిక్రమించి మద్యం అమ్ముతున్న వ్యక్తిని కావలి రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. కావలి రూరల్ సిఐ రాజేష్ మాట్లాడారు. జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అల్లర్లు జరగకూడదని కావలి రూరల్ ఎస్ఐ వెంకట్రావు, సిబ్బందితో గస్తీ నిర్వహిస్తుండగా ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు సర్వీస్ రోడ్డు వద్ద పెద్దినేటి రాదయ్య గత వారం రోజుల నుండి వివిధ మద్యం షాపుల నుండి మద్యం బాటిళ్ళను కొనుగోలు చేసి తీసుకొచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మద్యం అమ్మకాలు నిషేధించిన విషయం తెలిసినా కూడా ఎక్కువ రేట్లకు అమ్ముతుండటంతో అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఆయనపై మద్యం కేసు కూడా వుందన్నారు. ఎక్కడైనా నేరాలు జరుగుతుంటే వెంటనే 100కి సమాచారం ఇస్తే వెంటనే పోలీసులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ వెంకట్రావు, సిబ్బందిని పై అధికారులు అభినందించడం జరిగిందని తెలిపారు.

## 722 మంది డూప్లికేట్ ఓటర్ల జాబితా ఆర్డీవోకు అందజేసిన మాలేపాటి



**కావలి, మార్చి 12 ప్రభాతవార్త:** కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి 722 మంది డూప్లికేట్ ఓటర్లు జాబితాను ఆదివారం కావలి ఆర్డీవో శీనానాయక్‌కు టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అందజేశారు. సోమవారం జరిగే పట్టభద్రుల ఎన్నికలలో ఈ 722 మంది ఓట్లు వేయకుండా నియంత్రించాలని ఆయన ఆర్డీవోను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై మాలేపాటి చర్చించారు. దొంగ ఓట్లు వేయకుండా నిజమైన ఓటర్లే ఓటు వేసేలా చర్యలు చేపట్టాలని మాలేపాటి కోరారు. పట్టభద్రుల పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితా నుండి సాఫ్ట్‌వేర్ ద్వారా 722 మంది డూప్లికేట్ ఓటర్లను గుర్తించడం జరిగిందని ఈ జాబితాను ఆర్డీవోకు అందజేయడం జరిగిందని మాలేపాటి తెలిపారు. మాలేపాటి వెంట టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరిలు డూప్లికేట్ ఓటర్లపై ఆర్డీవోకు వివరించారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో ఈ టిడిపి నేతలు ఆర్డీవోని కలిసి చర్చించారు. ఈ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు గట్టి చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## నిరుపేదకుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన కాకర్ల సురేష్.



**కలిగిరి,మార్చి12, ప్రభాతవార్త;**ఆదుకునేవారికోసం ఎదురుచూస్తున్న అభాగ్యులకు కాకర్ల ట్రష్టు ఆర్థికంగా తోడ్పడింది.ఆదివారం కాకర్ల ట్రష్టు అధినేత కాకర్ల సురేష్‌కలిగిరి మండలంలోని ఏపినాపి,తెల్లపాడు గ్రామాలలో గ్రామస్తుల కోరిక మేరకు పర్యటించారు.ఏపినాపి యస్సీకాలనీకి చెందిన పోతిపోగు మాల కొండరాయుడుఇల్లు ప్రమాదవశాత్తూ కాలిపోయి నిరాశ్రులైనారు.ఆసమయంలో ఇంటిలోని వస్తువులు, ధన, వస్తురూపేణాకాలిపోయి బయట చేరారు. అదేవిషయం గ్రామస్తులు కాకర్లసురేష్ దృష్టికి తేగా ఆకుటుంబాన్ని సురేష్ పరామర్శించారు. అదేవిధంగా కాకర్ల ట్రష్టు తరపున ఆకుటుంబానికి రు.10వేలరూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా గుండె జబ్బుతో బాదపడుతూ ఇటీవల అదేగ్రామానికి చెందినబొర్రా సుజాత, నాగార్జున మృతిచెందారు. దానితో ఆకుటుంభం రోడ్డున పడింది .విషయం తెలుసుకున్న సురేష్ ఆకుటుంబాన్ని కలిసి ఆర్థిక సహాయంగా రు. 20వేల రూపాయలు మృతుని తల్లి రవీంద్రమ్మకు అందజేసి ఆకుటుంబ కన్నీటినితుడిశారు.బర్త చనిపోయి చనిపోయి ఒంటరిగా జీవిస్తున్న పసిబిడ్డతల్లి నందిపోగు నిర్మలకు 5వేలరూపాయల ఆర్థిక సాయం చేశారు.అంగవైకల్యంతో బాదపడుతున్నముద్ద మహేందర్‌ను పరామర్శించి రు. 10వేల రూపాయలు అందజేశారు.అనారోగ్యంతో బాదపడుతున్న మలబంటి కొండయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆకుటుంబానికి రు. 5వేలు అందజేశారు.మేకలు కాసుకొని కుటుంబాన్ని పోషిస్తున్న పోతిపోగు బసవమ్మ మేకలు ప్రమాదంలో చనిపోయి ఆకుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని ఆకుటుంబానికి రు.10వేలరూపాయలు అందజేశారు. అనంతరం తెల్లపాడు గ్రామానికి చెందిన నల్లకుంట్ల మాల్యాద్రిఅనారోగ్యంతో బాదపడుతుండగా ఆకుటుంబాన్ని పరామర్శించిన సురేష్, ఆర్థిక సహాయంగా రు.5వేలు అందజేశారు. ఈ సందర్బంగా సురేష్ మాట్లాడుతూ మానవసేవే మాదవ సేవ అని భావించి మా కాకర్ల ట్రష్టు ద్వారా ఇలా ప్రజలకు ఉపయోగపడుతున్నాననే తృప్తి కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలోసురేష్‌వెంటఏపినాపిమాజీ సర్పంచిలు, బసిం నరిశింహులు నాయుడు, పోతిపోగు కొండయ్య, నల్లపనేని సుబ్బానాయుడు,నల్లపనేని చంద్రమౌళి గోగుల వెంకటేశ్వర్లు, నల్లపనేని మహేష్, రమణయ్య, తెల్పఆడు మాజీ సర్పంచి దోర్నాల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి యంఎల్‌సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



**రాపూరు,మార్చి13ప్రభాతవార్త:** నేడు జరగనున్న తూర్పు రాయలసీమ పట్టభద్రులు,తూర్పు రాయలసీమ ఉపాధ్యాయుల యంఎల్‌సీ ఎన్నికలకు సంబందించి ఏర్పాట్లు పూర్తయినట్లు రాపూరు తహశిల్దార్ వై.సుభాషిణి తెలిపారు. ఆదివారం తహిశిల్దార్ సుభాషిణి రాపూరులోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబందించి 1749 మంది ఓటు హక్కు కలిగి వున్నారని, అలాగే ఉపాధ్యాయుల నియోజకవర్గానికి సంబందించి 110 ఓటర్లు వున్నారని,వీరికిఓటరు స్లీప్పులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రానికి దగ్గరలో గుంపులు,గుంపులగా వుండరాదని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు,ఓటర్లు సహకరించాలని ఆమె కోరారు.

## కొత్తపల్లి చెరువులో యథేచ్ఛగా అక్రమంగా మట్టి తరలింపు సమాచారం అందినా చోద్యం చూస్తున్న అధికారులు



**కావలి, మార్చి 12 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం కొత్తపల్లి చెరువులో పట్టపగలు యథేచ్ఛగా అక్రమంగా జెసిబిలతో, ట్రాక్టర్లతో మట్టి తరలిస్తున్నారు. ఈ విషయం సంబంధిత అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఈ అక్రమ తరలింపు బాగోతాన్ని మీడియాకు సమాచారం ఇచ్చారు. నెంబర్లు లేని జెసిబిలతో కొత్తపల్లి చెరువులో మట్టిని చట్టవిరుద్ధంగా ఆదివారం తరలిస్తున్నారు. స్థానికులు ఈ అక్రమ మట్టి బాగోతాన్ని చూడలేక ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చారు. మీరే వెళ్లి వాటిని అడ్డుకోవాలని, తామేమి చేయలేమని ఇరిగేషన్ అధికారులు సమాధానం చెబుతూ ఫోన్ కట్ చేశారని స్థానికులు బహిరంగంగా చెబుతున్నారు. అధికార పార్టీ నేతలు అక్రమంగా కొత్తపల్లి చెరువు మట్టిని తరలిస్తుంటే, అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు దుయ్యబడుతున్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

బిట్రగుంట, మార్చి 12 ప్రభాతవార్త బోగోలు మండలం విశ్వనాధరావుపేటలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 13వ తేదిన ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ నిర్వహిస్తున్న సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో వుంటుందని మండల తహశీల్దార్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

**పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎన్నికల సామాగ్రి....**ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఆదివారం పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రితో సహా సిబ్బంది చేరుకున్నారు.

## సంరక్షణ కోల్పోయిన పిల్లలను ఆదుకోవడం అభినందనీయం




**కావలి రూరల్, మార్చి 12 ప్రభాతవార్త** సంరక్షణ కోల్పోయిన పిల్లలను సంయుక్త సేవా సంస్థ దాతల సహకారంతో ఆదుకోవడం అభినందనీయమని సంయుక్త సేవా సంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు తెలిపారు. సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కావలి వెంగళరావునగర్‌లోని సంస్థ కార్యాలయంలో సంరక్షణలో వున్న 22 మంది పిల్లలకు పోస్టాఫీసులో వెయ్యి రూపాయలు జమ చేసే పాసుపుస్తకాలను, నెలకు సరిపడ నిత్యావసర వస్తువులను వితరణ చేశారు. ఈ సందర్భంగా గంధం ప్రసన్నాంజనేయులు, నాగేశ్వరి, శ్రీనివాసులు మాట్లాడారు. పిల్లలకు ప్రతి నెల వెయ్యి రూపాయలు డిపాజిట్ చేస్తున్న దాతలు డాక్టర్ బి.రాజేంద్రప్రసాద్, రాధ, డాక్టర్ పద్మజ, యం.నితిన్‌కుమార్, నిఖిల, సామ్ టి సదాప్స్-అమాద సదాప్స్, బెజవాడ ప్రకాష్‌రావు-శకుంతల, డాక్టర్ బి.సతీష్-డాక్టర్ ఉషారాణి, పాదర్తి వెంకటేశ్వర్లు-ప్రమీల, కొత్త సంజనాకృష్ణ(డాక్టర్ కొత్త వంశీకృష్ణ-డాక్టర్ కొత్త అమూల్య, డాక్టర్ బెజవాడ రవికుమార్ కుమార్తె), కనూళ్ళ రమాదేవి ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు డాక్టర్ ఆనంద్‌కుమార్-డాక్టర్ టి.మాధవీలత, పి.జనిత్, డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ కె.జాన్సీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పిల్లలకు ప్రతి రోజు సాయంత్రం ట్యూషన్ క్లాసులు నిర్వహించడమే కాకుండా ప్రతి ఆదివారం శాస్త్రీయ నృత్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమాదేవి, డాక్టర్ కె.ఆనందకుమార్, ప్రధానోపాధ్యాయరాలు ఎ.లక్ష్మిప్రసన్న, విశ్రాంత అధ్యాపకులు యం.వి.యస్.ప్రసాదరావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**మర్రిపాడు, మార్చి12ప్రభాతవార్త:** గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న సందర్భంగా మండల కేంద్రమైన మర్రిపాడులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం పోలింగ్ జరగనుంది. ఈ సందర్భంగా ఉన్నతపాఠశాలలో గ్రాడ్యుయేట్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు ఒక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈకేంద్రాలను ఆత్మకూరు సిఐ ఎం.నాగేశ్వరరావ్, మర్రిపాడు ఎస్ఐ విశ్వనాధరెడ్డితో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ పోలింగ్ కేంద్రంలో 1052, టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో 89ఓట్లు ఉన్నాయన్నారు. ఓటు అర్హత ఉన్నవారందరూ ప్రశాంత వాతావరణంలో తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పోలింగ్ సందర్భంగా 144సెక్షన్ విధించి పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్‌బందోబస్తు నిర్వహించామని సిఐ నాగేశ్వరరావ్ తెలిపారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి



**కోవూరు, మార్చి12 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం జరగనున్న తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహిస్తున్న పోలీసులు వారికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ఆయన ఈ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రంలో ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఎన్నికల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలెవ్వరూ రోడ్ల మీద గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు, ఉన్నారు.

## కామాక్షితాయి అన్నదానానికి లక్ష 36 వేల 436 విరాళం



బుచ్చి మార్చి 12 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో అన్నదాన కార్యక్రమానికి నెల్లూరుకి చెందిన ఏటూరు చంద్రశేఖర్‌రెడ్డి, అపర్ణమ్మ వారి కూతుళ్ళు, అల్లుళ్ళు, మనుమడు-మనుమరాళ్ళు పేరునశ్రీవార్త అన్నదానానికి లక్ష 36 వేలా 436 రూపాయాలు విరాళం ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రమణ్యంనాయుడుకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ దంపతులు దాతలకు వారి కుటుంబసభ్యులకు శ్రీవార్ల దర్శనం కల్పించి, ప్రత్యేకంగా పూజలు జరిపించారు. అనంతరం దాతలను శేషవస్త్రంతో సత్కరించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్య క్రమంలో దాతలు టి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, సిహెచ్ వెంకటరెడ్డి తదితరులున్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో ఇంటర్ ప్రశ్నాపత్రాలు భద్రం



**కోవూరు, మార్చి12 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఈ నెల 10వ తేదిన జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించి ప్రశ్నాపత్రాలు కోవూరు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. వీటిని పరీక్షా అధికారులు ప్రత్యేక ట్రంకు పెట్టెలో భద్రపరచి పోలీస్‌స్టేషన్ లాకరులో బందోబస్తు నడుమ భద్రపరిచారు.

## మంత్రి కాకాణిని కలిసిన ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కామరాజు



కావలి, మార్చి 12 ప్రభాతవార్త వైసిపి 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో మంత్రి కాకాణిని ఆదివారం కావలి వైసిపి నేత,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది పందిటి కామరాజు కలిసి సత్కరించారు.

అభినందనలు తెలిపారు. మంత్రి కాకాణిని దుశ్సాలువాతో సత్కరించి పూలబొకెను అందజేసి మాట్లాడారు. కామరాజు వెంట నందిపాటి రమేష్, చిడితోటి శశిధర్, షేక్ సైదులా, కావలి జగదీష్‌లు పాల్గొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి



**కోవూరు, మార్చి12 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించనున్న తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నకలకు సంబంధించి కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని కోవూరు తహసీల్దారన ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరిలు తెలిపారు. ఈ మేరకు కోవూరు సీఐ రామకృష్ణారెడ్డితో కలిసి పోలింగ్ కేంద్రాల్లోని ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు విధిగా ఎలక్షన్ కమిషన్ సూచించిన విధానాలను తప్పక పాటించాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే వారు సెల్‌ఫోన్ కానీ, పెన్ కానీ కేంద్రంలోనికి అనుమతించే పరిస్థితి లేదన్నారు. ఓటు వేసేందుకు అవసరమైన పెన్‌ను పోలింగ్ కేంద్రాల్లోనే అందజేయడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఓటు వేసేందుకు వచ్చే వారు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు, ఐడీ కార్డుతో మాత్రమే లోపలికి రావాలన్నారు.

తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఉపాధ్యాయ, ఎమ్మెల్సీ ఎన్నికలు

పోలింగ్ తేది : మార్చి 13, 2023, ఉ॥ 8 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు

మార్చి 13వ తేదిన జరిగే తూర్పురాయలసీమ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలలో ఓటర్లు పాటించవలసిన సూచనలు

ఓటర్లు పాటించవలసిన సూచనలు

(1) పోలింగ్ : ఉదయం 8 గం॥ నుండి సా॥ 4 గం॥ల వరకు జరుగును.
(2) ఎలక్షన్ కమిషన్ సూచించిన ఏదైనా ధ్రువపత్రం అనగా ఆధార్‌కార్డ్, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు, పాస్‌పోర్టు, బ్యాంక్ పాస్‌బుక్ etc., ఫోటో ఆధారిత ఒరిజనల్ ధ్రువపత్రం తీసుకొనిరావలెను.
(3) పోలింగ్ బూతులో ఇచ్చిన పెన్నును మాత్రమే వాడవలెను.
(4) బ్యాలెట్ పేపర్లపై గుర్తులు ఉండవు. పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు మరియు ఫోటోలు మాత్రమే ఉంటాయి.
(5) అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడిలో 1వ నెంబర్ వెయ్యాలి.
(6) ఓటర్లు అంతర్జాతీయ విధానంలో భారతీయ అంకెలను (1,2,3) etc., గాని లేదా రోమన్ (I,II,III) అంకెలని వెయ్యాలి.
(7) 1 తప్పని సరిగా వెయ్యాలి, తరువాత అంకెలు వేయకపోయిన పర్వాలేదు

ఓటర్లు చేయకూడనివి

(1) అక్షరాలలో వ్రాయరాదు.
(2) ఓటు పై సంతకాలు చెయ్యడం, నిరసనలు వ్రాసిన ఓటు చెల్లదు.
(3) అభ్యర్థి పేరుకు ఎదురుగా ✓ గుర్తుగాని X గుర్తు గాని పెట్టరాదు.
(4) 1 కాకుండా 2,3,4 మొదలగునవి వేసిన ఎడల ఆ ఓటు చెల్లదు.
(5) ఒకే అంకె ఇద్దరికి వేసిన, రెండు పేర్లుకు మధ్యలో సంఖ్య వాడిన, బ్యాలెట్ పేపర్లో ఏ ఒక్కరికి సంఖ్య గుర్తించకపోయిన ఆ ఓటును లెక్కింపు సమయంలో పరిగణలోకి తీసుకోరు.

పోలింగ్ స్టేషన్ పరిసర ప్రాంతాలకు తీసుకురాకూడనవి/నిషేధిత వస్తువుల జాబితా

1. ద్రవ పదార్థాలు : నీరు, ఇంక్, జ్యూస్, ఇంకు పెన్నులు, శానిటైజర్స్ etc.,
2. రసాయన పదార్థలు : రసాయన పౌడర్లు, పెప్పర్ స్ప్రేలు
3. వస్తువులు : కత్తెర్లు, బ్లేడ్లు, చాకులు, పదునైన వస్తువులు/ ఆయుధాలు, గాజు వస్తువులు etc.,
4. ఎలక్ట్రానిక్ వస్తువులు : సెల్ ఫోన్‌లు, బ్లూ టూత్, ఎలక్ట్రికల్ వాచ్‌లు, కెమెరాలు etc.,
5. పేలుడు పదార్థాలు / మండే పదార్థాలు : అగ్ని పెట్టెలు, లైటర్లు, గ్యాస్, టపాకాయలు, పెట్రోలు etc.,

పై కనబరచిన వస్తువులే కాకుండా మరేదైన వస్తువులు సందర్భానుగుణంగా నిషేధించబడును.

పై సూచనలు పాటిస్తూ పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఓటు ఉన్న వారు మీ అమూల్యమైన ఓటును వినియోగించుకోగలరు.
ఓటును వేద్దాం...
ప్రజాస్వామ్యాన్ని గౌరవించి కాపాడుదాం



K.V.N. చక్రధర్‌బాబు, IAS.,
జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి
SPSR నెల్లూరు జిల్లా




## నల్లూరు గోల్డ్ షాపులో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, మార్చి 12 ప్రభాతవార్త** కావలి పట్టణం విష్ణాలయం వీధిలోని రమేష్ సిల్వర్ గోల్డ్ ప్యా లెస్‌లోకి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కు మా ర్‌రెడ్డి వెళ్లి కొంతసేపు వ్యాపారస్తులతో ముచ్చ టిం చారు. బంగారు వ్యాపారుల సంఘం అధ్యక్షులు, వైసిపి నేత నల్లూరు రమేష్‌కు చెందిన ఈ బం గారు షాపులోకి ఎమ్మెల్యే వెళ్లారు. పది నిమిషాల పాటు కూర్చోని అందరితో ముచ్చటించారు. ఈ సందర్భంగా రమేష్ కుమారుడు నల్లూరు మహేష్ పవన్ అశ్రిత్‌ను ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఆప్యాయం గా దగ్గరకు తీసుకున్నారు. వ్యాపారంలో బాగా రాణించాలని ఆశీస్సులు అందజేశారు. రమేష్ సోదరుడు రోశయ్య కుమారుడు నల్లూరు మనోజ్‌కుమార్‌ను కూడా ఎమ్మెల్యే అభినందించారు. చదువుకున్న యువకులు వ్యాపార రంగంలో అడుగుపెట్టడం మంచి పరిణామమన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన టీడీపీ నేతలు



నెల్లూరు మార్చి 12, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను మాజీమంత్రి ఆలపాటి.రాజేంద్రప్రసాద్, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్, జాతీయ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ సంఘం సభ్యుడు గుంటుపల్లి.నాగేశ్వరరావులు స్థానిక టీడీపీ నేతలు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో దొంగ ఓట్లు రావడం సహజమని, అయితే ఈ ఎన్నికల్లో పదవ తరగతి పాస్ అవని వారు ఒక ప్రణాళిక ప్రకారం పట్టభద్రుల్లా దొంగ ఓట్లు నమోదు చేసుకున్నారని కలెక్టర్‌కు తెలిపామన్నారు. అలా గుర్తించిన ఓట్ల వివరాలు కలెక్టర్‌కు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోవాలని, ఓటు శాతం పెరిగితే మార్పులు ఎలా ఉంటాయో తామే చూడాలని పిలుపునిచ్చారు. టీడీపీ అభ్యర్ధి కంచర్ల.శ్రీకాంత్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, దొడ్డపనేని.రాజానాయుడు, మన్నెం.పెంచలనాయుడు, సాబీర్‌ఖాన్, కంటే.సాయి, కనపర్తి.గంగాధర్, బాలకృష్ణచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కలువాయి మార్చి 12ప్రభాతవార్త వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పదమూ డోవ సంవత్సర ఆవిర్భావ దినో త్సవ వేడుకలను స్థానిక వైఎస్ఆ ర్‌సిపి పార్టీ కార్యాలయం నందు జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కు మార్‌రెడ్డి నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహిం చా రు. ఈ సందర్భంగా భారీకేకును కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగ జడ్‌పిటిసి అనీల్‌కు మార్‌రెడ్డి మాట్లాడుతు దేశంలో ఏ పార్టీ చేయని విధంగా రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత మ్యానిపెస్ట్‌లో చెప్పిని విధంగా అన్ని పథకాల ద్వారా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడం జరిగిందని అదే విధంగా రాష్ట్రాభివృద్ధికి అదినేత అహర్ణిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. అదే విధంగా రాబోవు ఎన్నికలలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ గెలుపుకు కృషి చేసేందుకుప్రతి ఒక్క కార్యకర్తల పాటుపడాలని ఆయన తెలిపారు. పార్టీ కనీ ్వనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, సొసైటీ అద్యక్షులు చల్లా సుబ్బరామిరెడ్డి, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మనుబోలు, మార్చి12, ప్రభాతవార్త** మనుబోలులోని మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ఆదివారం మనుబోలు వైసీపీ మండల కన్వీనర్‌బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైసీపీ జెండాను ఆవిష్కరించి కేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ బొమ్మిరెడ్డిహరిగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దివంగతనేత రాజశేఖర్‌రెడ్డి శివైక్యం చెందిన తర్వాత వైసీపీ 12ఏళ్లు పూర్తి చేసుకుని13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో వేడుకలు జరుపుకుంటున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడి నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ వాగ్ధానాలకు కట్టుబడి పేదల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి ఏంతో కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యావసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలియజేశారు. అనంతరం మండల ఎంపీపీ గుండాల వజ్రమ్మ, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, పేదప్రజలకు పార్టీ చేస్తున్న అభివృద్ధి గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీగుండాల వజ్రమ్మ, క్యాబినేట్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, బొమ్మిరెడ్డి బ్రదర్స్, ముంగర రవీంద్రరెడ్డి, గుంజి రమేష్, చల్లా దయా కర్, నవకోటి ,వెం కురెడ్డి, రమణయ్య ,పూండ్ల రవి, పార్టీ నాయకులు, కార ్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.